A1TV NEWS
నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 172 మంగళవారం 23 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

అంతా రామమయం..

-ఈ జగమంతా రామమయం -అంగరంగ వైభవంగా అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు.



ఆంధ్ర ప్రగతి అయోధ్య జనవరి 22: అయోధ్యలో భవ్య రామ మందిరంలో శ్రీ రాముడు బాల రాముడిగా కొలువైనాడు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతులు మీదుగా ఆలయంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది.ముందుగా నిర్ణయించిన అభిజిత్ ముహూర్తంలోనే బాల రాముడు కొలువైనాడు. అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ఎన్నో శతాబ్దాల కల. ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితం. ఈ రోజు భవ్య రామ మందిరంలో బాల రాముడుగా ఆ కోదండ రాముడు కొలువు తీరడంతో రామ భక్తుల చిరకాల కోరిక నెవరేరింది. ఈ అద్భుత క్షణాల కోసం ఎంతో మంది రామ భక్తులు ఎన్నో శతాబ్దాలుగా ఎదురు చూసారు.త్రేతా యుగంలో 14 యేళ్ళు వనవాసం చేసిన రామయ్య.. ఈ కలియుగంలో తను పుట్టిన అయోధ్యలో కొలువు తీరడానికి ఐదు వందల యేళ్లు పోరాటాలు చేస్తే కానీ కొలువు తీరలేదు. మొత్తంగా సుదీర్ఘంగా కొనసాగిన ఈ ప్రస్థానం నేటి ప్రాణ ప్రతిష్ఠతో ముగిసింది. ఒక రకంగా ఈ కలియుగంలో జరిగిన అతిపెద్ద మహా క్రతువుగా అభివర్ణించాలి. నేడు జరిగిన అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రత్యేకంగా ఆహ్వానాలు పలికిన సంగతి తెలిసిందే కదా. రేపటి నుండి (జనవరి 23) నుండి సామాన్య భక్తులకు రామ్ లల్లా దర్శనం ఇవ్వనున్నారు.

మిగతాది 4లో...

అంగన్వాడీలకు అండగా జనసేన అధినేత..

- ప్రభుత్వ తీరును తప్పు పట్టిన పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జనవరి 22:

అంగన్ వాడీలు విధుల్లో చేరాలని.. లేదంటే తొలగిస్తామని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్ వాడీలకు అండగా ఉంటామని జనసేనాని ప్రకటించారు.అంగన్ వాడీలను తొలగించాలని ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖండించారు. దాదాపు 42 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పట్ల ప్రభుత్వ వైఖరీ అప్రజాస్వామికంగా ఉందని ఆయన మండిపడ్డారు.

నామమాత్రపు వేతనాలతో సేవలందిస్తున్న మహిళలతో సామరస్య పూర్వకంగా చర్చలు చేయకుండా విధుల నుంచి తొలగించారని ఆదేశాలు ఇవ్వడం.. పోలీస్ చర్యలకు దిగడం పాలకుల ధోరణినీ తెలియజేస్తోందని పవన్ ఎద్దేవా చేశారు. సీఎం కోటి సంతకాలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు చలో విజయవాడ కార్యక్రమం చేపడితే అర్ధరాత్రి వేళ పోలీసుల అంగన్ వాడీలను ఈడ్చివేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ సిబ్బందిని అరెస్టులు చేయడం.. వారి కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు పవన్ కళ్యాణ్.

సీఎం జగన్‌కు

హైకోర్టు షాక్...!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 22: కోడి కత్తి కేసులో శ్రీను కుటుంబానికి సైనిక దళ్ అండగా నిలబడింది శ్రీను బెయిల్ పిటిషన్ ని అత్యవసరంగా విచారించాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ మేరకు హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు కోడి కత్తి శ్రీను పిటిషన్ ని అత్యవసరంగా విచారించాలని సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది పాలేటి మహేష్ సోమవారం ఉదయం హైకోర్టు లోని పిటిషన్ దాఖలు చేశారు.కోడి కత్తి దాడి కేసు లో ఐదేళ్ల శ్రీనుకి బెయిల్ రాలేదని ఆయన జైల్లోనే మగ్గిపోతున్నారని పిటిషన్ లో ఉంది. ఈ కేసు లో సీఎం జగన్ కోర్టుకు వచ్చి చెప్పాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలానే అతని కుటుంబ సభ్యులు దేశ సందర్భంగా జరిగిన పరిణామాలని కోర్టుకి వివరించారు ఈ పిటిషన్ మీద విచారణ కి హైకోర్టు అనుమతించింది.

సీఎం జగన్ కు అయోధ్య ఆహ్వానం అందలేదా.?

అందిన వెళ్ళలేదా..??

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 22:

అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దాదాపు 500 ఏళ్ల హిందువుల కలను సాకారమైంది. రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో బాలరాముడు కొలువుదీరాడు.ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సోమవారం నాడు రామ్ లలా ప్రాణ ప్రతిష్ఠ క్రతువు వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి దేశంలోని సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ తరుణంలో ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు ఈ వేడుకు హాజరయ్యారు. ఆదివారం మధ్యాహ్నం ఇరువురూ అయోధ్యకు బయలుదేరుతారు. ఇవాళ రాత్రికి అక్కడే బస చేసి.. సోమవారం రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇద్దరు నేతలు ఈ కార్యక్రమానికి హాజరవుతుండడంతో బీజేపీతో పొత్తులపై రాజకీయ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.

మరోవైపు, ఈ వేడుకకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరు కాకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి రామమందిర ప్రతిష్ఠ మహోత్సవానికి దాదాపు 8 వేల మంది అతిథులను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర



ట్రస్ట్ ఆహ్వానించినట్టు తెలుస్తోంది. వీరిలో సినీ తారలు, రాజకీయ నాయకులు, పీఠాధిపతులు, సాధువులు ఉన్నారు. అయితే, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్రం నుంచి కానీ, నిర్వాహకుల నుంచి కానీ ఆహ్వానం అందిందా? లేదా ? అనే దానిపై ఎలాంటి సమాచారం లేదు.

మరోవైపు.. వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల జాబితాలను ఖరారు చేసే పనిలో ఆయన బిజీగా ఉన్నారని, అధికారికంగా కార్యక్రమాలు ఉన్నాయని సీఎంఓ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి జగన్ కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయనీ చెప్పాలి. వైసీపీ పార్టీ కీలక నాయకులు వి.విజయసాయిరెడ్డి

లాంటి వారు రామమందిర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటనలు చేయడంతో కేంద్రం కూడా జగన్‌కు ఆహ్వానం పలికి ఉంటుందని అంతా అనుకున్నారు. "బహుశా .. జగన్ క్రైస్తవ విశ్వాసం కారణంగా.. ఆయన అయోధ్యకు వెళ్లడానికి ఇష్టపడకపోవచ్చు. అదే సమయంలో మైనారిటీ ఓట్లను గల్లంతవుతాయనీ, ప్రారంభోత్సవానికి దూరంగా ఉంటే.. బీజేపీకి మరింత దూరమయ్యారు" అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏదిఏమైనా.. అయోధ్య ఆహ్వానం అందుకున్న నాయుడు ఇప్పటికే బీజేపీ కూటమి భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ఆదివారం అయోధ్యకు బయలుదేరారు. వీరిద్దరికీ మోదీని కలిసే అవకాశం ఉందని సమాచారం.

నేటి నుండి ఏపీలో వైఎస్ షర్మిల పర్యటన.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 22: ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాష్ట్ర పర్యటనకు షెడ్యూల్ ఖరారు చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యటనకు మొదటగా రేపు శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి షర్మిల పర్యటన మొదలు కానుంది.పార్వతీపురం, విజయనగరం, మన్యం జిల్లాలలో షర్మిల పర్యటన కొనసాగుతుంది. మరుసటి రోజు విశాఖ, అనకాపల్లి మరియు అల్లూరి జిల్లాలలోనే పార్టీ అధినేతలతో సమావేశం కానున్నారు. ఈనెల25న రాయలసీమ,కాకినాడ జిల్లాలతో పాటు పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల26న తూర్పు గోదావరి, ఎన్టీఆర్ మరియు ఏలూరు జిల్లాలో షర్మిల పర్యటించనున్నారు. 27న గుంటూరు,కృష్ణా, పల్నాడు జిల్లాల లో పర్యటించనున్నారు. 28న బాపట్ల, ప్రకాశం , నెల్లూరు జిల్లాలకు వెళ్ళనున్నారు. 29న చిత్తూరు,తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో పర్యటించి అక్కడే పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నారు. అలాగే 30వ తేదీన శ్రీసత్యసాయి, కర్నూలు మరియు అనంతపురం జిల్లాలో పర్యటన కొనసాగనుంది. 31న నంద్యాల, వైయస్సార్ కడప జిల్లా ఇడుపులపాయ తో పర్యటన ముగియనుంది. బాధ్యతలు స్వీకరించి న షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భావిస్తున్న సంగతి తెలిసిందే.

ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూలు.?

-ముమ్మరమవుతున్న కసరత్తు.

-ఓటర్ల తుది జాబితా విడుదల.

-నెలాఖరులోపు బదిలీల ప్రక్రియ పూర్తి.

ఆంధ్ర ప్రగతి అమరావతి, జనవరి 22: సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు వచ్చే నెల మూడోవారంలో వెలువడే అవకాశముందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. గత ఎన్నికల షెడ్యూలు 2019 మార్చి 10వ తేదీన వెలువడింది. ఈసారి అంతకంటే కొన్ని రోజుల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. సోమవారం తుది ఓటర్ల జాబితా కూడా విడుదలైంది. ఇక... జిల్లా, రాష్ట్ర స్థాయిలో మూడేళ్లకంటే ఎక్కువకాలం ఒకేచోట పని చేస్తున్న అధికారులను బదిలీ చేయడానికి సంబంధించి గడువు కూడా విధించారు. జిల్లాల్లో ఈనెల 25వ తేదీలోపే అలాంటి అధికారులను బదిలీ చేయనున్నారు. ఇక... మూడేళ్లు దాటిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా స్థాయి కీలక అధికారులను ఈనెలాఖరుకు బదిలీ చేస్తారు. రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ ఆఫీసర్ల జాబితా తయారీ ప్రక్రియ మంగళవారం మొదలవుతోంది. ఈ జాబితాను సిద్ధం చేసి... కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం పొందాల్సి ఉంటుంది.ఇక... ఇంకు నుంచి ఈవీఎంల దాకా పోలింగ్ ప్రక్రియకు 17 రకాల వస్తువులు అవసరమవుతాయి. వాటి సేకరణకు కూడా రంగం సిద్ధమవుతోంది. ఇలా అధికారుల వైపు నుంచి ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు కనీసం 3 వారాల సమయం అవసరం. బీజేపీకి సంబంధించి... అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠతో ఒక కీలక ఘట్టం ముగిసింది. పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీతో ముగుస్తాయి. 1వ తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగే ఆంధ్రప్రదేశ్‌తోపాటు మరో 3 రాష్ట్రాలూ 'బడ్జెట్' ప్రక్రియను దాదాపు ఇదే సమయంలో ముగించనున్నాయి. అటు అధికారులు, ఇటు ప్రభుత్వ స్థాయిలో ఏర్పాట్లన్నీ పూర్తి చేసిన తర్వాత... ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూలును వెలువరించే అవకాశముంది. గతంలో దేశవ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్ జరిగింది. సహజంగా... అక్షరక్రమం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో తొలివిడతలోనే పోలింగ్ జరుగుతుంది.

స్వచ్ఛమైన పారదర్శకమైన తుది ఓటర్ల జాబితా సిద్ధం.

-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 22:
జిల్లాలో స్వచ్ఛమైన, పారదర్శకమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తుది ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి జాబితా ప్రతులను జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి అందచేశారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరఫున రమణారెడ్డి, శివరామిరెడ్డిలు, వైయస్సార్ సిపి పార్టీ తరఫున అనిల్ అమృతరాజ్, బిజెపి పార్టీ తరఫున ఉపేంద్ర నాథ్ రెడ్డి, సిపిఐ (మార్క్సిస్టు) పార్టీ తరఫున నరసింహులు, బిఎస్ పి పార్టీ తరఫున శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులు, రాజకీయ పార్టీలు సూచించిన ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలను పరిగణలోకి తీసుకొని ఓటర్ల తుది జాబితాను రూపొందించామని రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. జిల్లా మొత్తం జనాభాలో 13,72,091మంది ఓటర్లలో 6,73,425 మంది పురుషులు, 6,98,404 మంది స్త్రీలు, 262 మంది ఇతరులు ఉన్నారన్నారు. మొత్తం 1706 పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఓటర్ల నిష్పత్తిలో జెండర్, ఈ.పి రేషియో ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు, తొలగింపులు, చేర్పులను క్షేత్రస్థాయిలో, డాక్యుమెంటేషన్ స్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. 8000 మంది చెంచు జనాభాలో 5454 మందిని ఓటర్లుగా నమోదు చేశామన్నారు. 18-19 సంవత్సరాల మధ్య యువ ఓటర్లు 30,165 మంది ఉన్నారన్నారు. 16,723 ఫోటో సిమిలర్ ఎంట్రీస్, 2,728 డెమో గ్రఫీ సిమిలర్ ఎంట్రీస్ నువ్వు కూడా సరి చేశామని కలెక్టర్ వివరించారు. జంక్ క్యారెక్టర్స్, 10 ఓటర్లకు కన్నా ఎక్కువగా ఉన్న కుటుంబాలను కూడా క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన చేయించి ఓటరు జాబితాలో సరిచేశామని కలెక్టర్ తెలిపారు. కొత్తగా మార్పులు జరిగిన ఓటర్లకు సంబంధించి ఎపిక్ కార్డులను కూడా సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
పాండురంగాపురం లో ఉన్న వెంచర్లో పనిచేస్తున్నటువంటి 14 సంవత్సరాల మైనర్ బాలిక దార ప్రమీల పై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘ నాయకులు

ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు న్యాయవాది వంకిరి రామచంద్రుడు,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏన్ సుధాకర్ మాట్లాడుతూ

నంద్యాల జిల్లాలో 19వతేది శిల్పా చక్రపాణి రెడ్డి కి చెందిన వెంచర్ నందు మాదిగ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక ఉదయము 7 గంటల నుండి 8:30 గంటల సమయంలో జీవించి ఉన్న ఆ మైనర్ బాలిక తొమ్మిదిన్నర గంటలలోపు ఆత్మహత్య ఫ్యానుకు వేసుకుందని చెప్తున్నారు. 14 సంవత్సరాల మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన కలుగుతుందా? లేక ఆ వెంచర్ లో ఉన్నటువంటి ఎవరైనా అత్యాచారానికి పాల్పడి హత్య చేసి ఫ్యానుకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారా? అనేక అనుమానాలు దారితీస్తున్నాయి. ఫ్యానుకు ఉరి వేసుకున్న టువంటి మైనర్ బాలిక శవానికి ఎలాంటి పంచనామా చేయకుండా ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు కానీ స్థానిక వీఆర్వో తలారిలో గాని లేక పోలీసులకు కానీ ఎలాంటి సమాచారం లేకుండా వారి ప్రమేయం లేకుండా పంచనామ లేకుండా శవాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురుకి ఎలా తరలిస్తారు. కాబట్టి దారా ప్రమీల మైనర్ బాలిక 14 సంవత్సరాలు వయసుగల ఈ బాలిక శవానికి రీపోస్టుమార్టం చేయాలి. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. ఫోరెన్సిక్ నిష్ణాతులతో ల్యాబ్ నందు శరీర భాగాలను క్షుణ్ణంగా పరీక్ష చేయించాలి. అసలు పంచనామా చేయకుండా అధికారులు శవాన్ని తరలించారా? లేక అక్కడే శిల్పా చక్రపాణి రెడ్డి వెంచర్ లో మేస్త్రీలు గాని ఆయన అనుచరులు గాని ఆ శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారా? పైన క్షుణ్ణంగా నిజాయితీ గల పోలీసు అధికారుల చేత దర్యాప్తు చేయించాలని. ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాం. ఎక్కడో వినుకొండ నుంచి బ్రతుకుతెరువు కోసం పనిచేయడానికి వస్తే అత్యాచారం చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తారా ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆత్మహత్య చేసుకునే రోజు ఉన్నటువంటి ఆ వెంచర్ లో ఉన్నటువంటి అందరి వ్యక్తుల మొబైల్ ఫోన్లను లొకేషన్ ట్రేస్ అవుట్ చేయాలి, ఇక్కడి నుంచి శిల్పా చక్రపాణి రెడ్డికి సంబంధించినటువంటి వారు ఎవరెవరికి ఫోన్ చేశారు ఏ అధికారులకు చేశారు ఇవన్నీ కూడా కాల్ లిస్ట్ తీయాలి.

విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి ఆ వెంచర్ యాజమాన్యం నుంచి 50 లక్షల రూపాయలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకొని ఆ దుర్మార్గానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

అయోధ్యలో బల రాముని ప్రతిష్ట జన్మ ధన్యం.

-పది దేవాలయాల్లో 5 వేల శ్రీరాముని క్యాలెండర్ లు పంపిణీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
అయోధ్యలో బల రాముని విగ్రహ ప్రతిష్ఠ చేయడంతో జన్మ ధన్యం అయిందని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల నియోజకవర్గంలోని పది దేవాలయాలను సందర్శించారు.అయోధ్యలో బల రాముని ప్రతిష్ట సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసి అయిదు వేల క్యాలండర్ లు పంపిణీ చేశారు.శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, భరత మాత ఆలయం, బాలాజీ కాంప్లెక్స్ ,కొత్త పల్లి ఆంజనేయస్వామి దేవాలయం లతో పాటు వివిధ దేవాలయాల్లో జై శ్రీరామ అనే నినాదాలు చేస్తూ క్యాలెండరు లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రజలు విగ్రహ ప్రతిష్ట కన్నుల పండుగగా చూశారని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజలు వీక్షించడానికి లైవ్ లో చూసే విధంగా టివిలు ఏర్పాటుచేశారు అన్నారు.500 ఏళ్ల కల సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు చేశారు.అయోధ్య నిర్మాణానికి సహకరించిన రామ భక్తులకు పేరు,పేరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్ర శేఖర్,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నంద్యాల పట్టణం షాదిక్ నగర్లో వెలసిన రామాలయంలో స్థానిక కౌన్సిలర్ కృష్ణమోహన్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరాములవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందుముస్లిం సోదరులు కలిసి రామాలయంలో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం హిందు ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్రెడ్డి, సిద్ధశివరాం, రమేష్, ఆదిరెడ్డి, మాబాషా, మార్కెట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... మతసామరస్యతకు ప్రతీకగా నంద్యాల పట్టణం నిలించదన్నారు. అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా నంద్యాలలో హిందూముస్లిం సోదరులు కలిసి పట్టణంలోని షాదిక్ నగర్ లో వెలసిన రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాములవారి కృపకు అందరు పాత్రులు కావాలని కోరారు.

భారత్ జోడో యాత్ర ను ఆపాలని చూస్తున్న బిజెపి అంతం మొదలయ్యింది.

-ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
"రోజురోజుకూ ప్రజా మద్దతు కూడగట్టుకుంటున్న రాహుల్ గాంధీ గారు చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రను ఆపాలని చూస్తున్న బిజెపి అంతం మొదలయిందని" నంద్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చింతల మోహన్ రావు అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అస్సాం రాష్ట్రంలో అడుగిడిననాటి నుండి దాడులకు తెగబడుతున్న తీరును ఖండిస్తూ ఈరోజు నంద్యాల గాంధీ చౌక్ లో గల గాంధీ మహాత్ముడు విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ - "దేశవ్యాప్తంగా ప్రజా మద్దతు కోల్పోతున్న అధికార బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులకు తెగబడటం వారి పశు సంస్కృతిని తెలియజేస్తుందని, అస్సాం పిసిసి అధ్యక్షులు భూపేన్ కుమార్ బోరా పై దాడికి తెగబడిన బిజెపి ప్రభుత్వ అప్రజాస్వామిక తీరును ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని, గాయపడిన పిసిసి అధ్యక్షులను కలిసేప్రయత్నం చేసిన రాహుల్ గాంధీని నిలువరించడం హిమంతా బిస్వా శర్మ నియంత పోకడలను తెలియజేస్తుందని, భారత జోడో న్యాయ్ యాత్ర ముమ్మాటికీ బిజెపి ప్రభుత్వ పతన యాత్ర అవుతుందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి వాసు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మైనారిటీ నాయకులు చాబోలి సలాం సీనియర్ మైనార్టీ నాయకులు అహ్మద్ హుస్సేన్ నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన వడ్డెర కుటుంబాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
నంద్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో వున్న వడ్డెర కుటుంబాలు బిజెపి పార్టీలో చేరినట్లు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బిజెపి కార్యాలయంలో నంద్యాల అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్,అభిరుచి అధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు చల్లా మద్దిలేటి,మదు నేతృత్వంలో 50 కుటుంబాలు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజలకు ఇచ్చినమాట నిలబెట్టుకునే పార్టీ అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కావాలంటే బిజెపితో సాధ్యం అన్నారు. బిజెపి చేస్తున్న పథకాలు పేదలకు ఎంతో ఉపయోగం అన్నారు.పార్టీలో వడ్డే సంఘం నాయకులు టి వేంకటేశ్వర రావు,పుల్లయ్య,నాగరాజు,కృష్ణ,కటారి కృష్ణ,వరప్రసాద్,కిషోర్ బాబు,చిన్న,రవికుమార్,రామాంజనేయులు,మద్దిలేటి,రఫీ,కామేశ్వర రావు చేరారు.ఈ కార్యక్రమంలో మండల గంగాధర్,లక్ష్మి రెడ్డి,కృష్ణా రెడ్డి,ఉపెంద్రణత రెడ్డి,శివ కుమార్ తదితరులు హాజరయ్యారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
రోడ్డు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా ఈరోజు 22 జనవరి 2024 తేదీన నంద్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ,మద్యం సేవించి వాహనాలను నడపకూడదని మరియు వాహనము నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడకూడదని, అలా చేయటం వల్ల జరిగే ప్రమాదాలు మరియు వాటి వల్ల కుటుంబానికి జరిగే నష్టాల గురించి మరియు కుటుంబంలో కుటుంబాన్ని పోషించే ఒక వ్యక్తి చనిపోతే దానివల్ల వారి కుటుంబ సభ్యులు పడే వేదన గురించి ఒకసారి ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీకాంత్, రవిశంకర్ నాయక్ , జి టి నాయుడు, సుబ్బయ్య, కార్యాలయ ఏవో కురుమూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆసక్తిగా సాగిన కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య క్రికెట్.

-టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్పీ టీం.
-15 ఒవర్లలో 3 వికెట్లు కోల్పోయి
152 పరుగులు చేసిన ఎస్పీ టీం.
-153 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ లోకి
దిగిన కలెక్టర్ టీం.
-ఓవర్లు ముగిసి 94 పరుగులు సాధించి
58 రన్ ల తేడాతో ఒటమిని చవిచూసిన కలెక్టర్ టీం.
-బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్న కలెక్టర్, ఎస్పీ,
జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ.
-విజేతగా ఎస్పీ జట్టు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 22:
క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ధృడత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య సోమవారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ టీంకు కలెక్టర్ కెప్టెన్‌గా వ్యవహరించగా ఎస్పీ టీమ్‌కు సంబంధించి ఎస్పీ కెప్టెన్‌గా వ్యవహరించారు. టాస్ గెలిచిన ఎస్పీ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఈ క్రికెట్ మ్యాచ్ ఆసక్తికరంగా కొనసాగింది. మొదటగా ఎస్పీ టీం బ్యాటింగ్ చేసింది. ఎస్పీ టీం 15 ఒవర్లలో 3 వికెట్లు కోల్పోయి 152 రన్‌లను సాధించింది.

అనంతరం రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ ప్రారంభించిన కలెక్టర్ టీంలో కలెక్టర్ బ్యాటింగ్ చేసి 27 రన్ లు కొట్టి క్రీడాకారులను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత 15 ఓవర్లు ముగిసే సరికి 58 పరుగుల తేడా స్కోరుతో కలెక్టర్ టీమ్ రెండు వికెట్లు కోల్పోయి ఒటమిని చవిచూసింది.

ఆట సమయంలో బౌలింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యంత రసవత్తరంగా జరిగింది. కలెక్టర్ టీమ్ పై గెలుపొందిన ఎస్పీ టీంను కలెక్టర్ అభినందించి ట్రోఫీని అందచేశారు. రన్నర్ టీమ్ అయిన కలెక్టర్ టీంకు ఎస్.పి ట్రోఫీని అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, జిల్లా

పరిషత్ డెప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక పెన్షనర్లకు 6000రూ, భిన్న ప్రతిభావంతులు వికలాంగులకు 7000 పెన్షన్ ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 22:
వృద్ధులు వితంతువులు చేనేత గీత ఒంటరి మహిళలకు వికలాంగులకు 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని సిపిఐ గోస్పాడు మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల కేంద్రంలోని సచివాలయ కార్యదర్శికి ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ మన జనాభాలో 12 శాతం మంది 60 సంవత్సరాలు దాటిన 60 లక్షలకు పైబడిన వృద్ధులు ఉన్నారని పెరుగుతున్న జీవన వ్యయానికి తగు విధంగా అన్ని రకాల పెన్షన్లను పెంచాలని పెన్షన్ కొరకు చేసుకున్న అర్జీని అదే నెలలో విచారించి మంజూరు డిమాండ్ చేశారు. వయోవృద్ధులు తమ యావత్తు జీవితాన్ని కుటుంబం కోసం సంపద సృష్టి కోసం సమాజ అభివృద్ధి కోసం దేశ ప్రయోజనాల కోసం తమ శక్తి సామర్థ్యాలను ప్రారంపోసి అలసిపోయి ఉంటారు జీవన రంగాలలో కార్మిక కర్షక నిరుపేద వర్గాల వారికి వ్యవసాయ పంటలు పండించి కూలీల దాకా కమ్మరి కుమ్మరి వడ్రంగి చేనేత మత్స్య గీతాలాంటి పలు చేతివృత్తులు ఆటో రిక్షా అసంఘటితరంగా కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని జీవిస్తున్న ఈ సంపద సృష్టి కర్తలందరికీ వృద్ధాప్యంలో నిరాదరణకు గురవుతున్నారు వీరికి కనీస ఆర్థిక తోడ్పాటు ఆరోగ్య బీమా ఉచిత మందుల సదుపాయం కల్పించాల్సిన బాధ్యత చట్టబద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది కాబట్టి వారికి మనోధైర్యాన్ని పెంచే విధంగా చివరి దశలో ప్రభుత్వ అందించే తోడ్పాటు వారికి సహాయకారిగా ఉంటుంది కాబట్టి పెన్షన్లను పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్

చేస్తున్నాం దీర్ఘ కాలిక వ్యాధులైన ఎయిడ్స్ కిడ్నీ తలమేసియా పెరాలసిస్ వ్యాధిగ్రస్తులు ట్రాన్స్ జెండర్స్ మొదలైన వారందరికీ వయసుతో సంబంధం లేకుండా ఒంటరి మహిళలకు 30 సంవత్సరాలకే పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శ జిలాన్ భాష. నాగరాజు మౌల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి వెన్నులో వణుకు పుట్టింది. ఎన్నికలు ఎప్పుడొొచ్చినా గెలిచేది తెలుగుదేశమే..!

-నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
నంద్యాల పట్టణంలోని 10వ వార్డు అయిన ములాన్ పట్టిలో.. “బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమం నిర్వహించారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ %౮% జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి, వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుట్టిందని, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన మోసాలను ప్రజలు అడుగడుగునా ప్రశ్నిస్తున్నారని, పాలన చేతకాని జగన్ వెంటనే గద్దె దిగిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో బలంగా వెళ్లాయన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు ఇంచార్జి గోవింద్ నాయుడు, బూత్ ఇంచార్జులు ఖాదర్ బాషా, రియాజ్, ఫరూక్, ఖాజా, సయ్యద్ మియ్యా, అఫ్సర్, అస్లాం.. పెద్ద ఎత్తున నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరాముడి ని దర్శించుకున్న ఎస్సై వెంకట్ రెడ్డి

రాయికోడ్)
అయోధ్య లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో సోమవారం నిర్వహించిన సీతారాముడి పూజాకార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి ఆ శ్రీరామచంద్రుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

భారీగా శ్రీరాముని శోభాయాత్ర

అందోల్) అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా జోగిపేట పట్టణంలో హనుమాన్ మందిరం నుండి భారీగా శ్రీరాముని శోబా యాత్ర. ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న స్థానికులు, హనుమాన్ భక్తులు శోభాయాత్రలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , డి సి సి బి మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి ఇతర ప్రముఖులు. తదితరులు పాల్గొన్నారు.౧

పెద్దచెల్మెడ గ్రామంలో శోభయాత్ర

సంగారెడ్డి) అయోధ్యలో జరిగినటువంటి
శ్రీ బాల రాముని భవ్య మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దచెల్మెడ గ్రామంలో శోభయాత్రను నిర్వహించడం జరిగింది
శ్రీ రాముడి శోభయాత్ర లో భక్తిశ్రద్ధలతో రామ జపం చేస్తూ వీధివీధుల్లో ఊరేగింపుతో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు గ్రామంలోని రామ భక్తులందరూ శ్రీరాముని ఫోటో పల్లకి మోస్తూ గ్రామంలోని వీధులన్నీ ఊరేగింపుగా శోభయాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ప్రభు కుమార్,ఎంపీటీసీ రాధా భాయి జోషి , బాలకృష్ణ జోషి మరియు శివాజీ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులను రోగాల భారీ నుండి కాపాడండి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 22:
పాణ్యం మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ అపరిశుభ్రత నుండి విద్యార్థులను రోగాల నుండి కాపాడండి. పాణ్యం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో చుట్టూ అపరిశుభ్రతతో కూడుకున్నది. అనిజిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పలుమార్లు అధికారులకు తెలియచేసి స్పందన లో పిర్యాదు చేసిన ఈ అధికారులు స్పందించడం లేదు. మాస్టర్ ఆ స్కూలు ఆనుకొని అవతల వైపు ఉన్నది, గ్రామపంచాయతీ వారు మాకు సంబంధం లేదు, ఎంఈఓ రోడ్డు అవతల వైపు ఉన్నది ఇలాంటి సాకులు చెబుతూకాలయాపన అధికారులు చేస్తున్నారు. కానీ విద్యార్థులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, రోగాలపడుతున్నారు.జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో చుట్టూ పిచ్చి మొక్కలు కంపచెట్లతో, ఉన్నవి తరగతి గదిలలో కంప చెట్లు. లోపలికి ఉన్నాయి వాటినుండి పాములు తేళు విషేసర్పాలు లోపలికి వస్తున్నాయి. స్కూల్ ముందర. చెత్త పేరుకుపోయి కాలువలు లేక , నీరు అలాగే ఉండడం వలన అక్కడ ఈగలు దోమలు వాలి మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులకు అన్నం తినకుండా దోమలు కుడుతున్న అలాగే తినవలసిన పరిస్థితి ఉన్నది. ప్రతిరోజూ విద్యార్థులు స్కూల్ కు రావాలంటే విషజ్వరాలతో రోగాలతో హాస్పిటల్ చుట్టూ తిరగలేక తల్లిదండ్రులు ఎవరికీ చెప్పిన స్పందన లేదు. ఈ విషయం పైన అధికారులకు తెలియజేసిన ఏ ఒక్క అధికారి స్పందించడం లేదు, అందువలన మూడు రోజుల్లో ఒక స్పందించకపోతే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ని పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున ముట్టడిస్తామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమం లో మండలం నాయకుడు రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
జిల్లా కేంద్ర పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేశం సులోచన,వార్డు ఇంచార్జ్ దేశం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవి కిషోర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచం బ్రహ్మానందం రెడ్డి పాల్గొన్నారు. మొదటగా ఒక కోటి 85 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం వార్డులలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందజేశారు ఎమ్మెల్యే శిల్పా రవి. ఈ సందర్భంగా శిల్ప రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో సకల జనుల సంక్షేమం జరిగిందని,అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వాడు వార్డ్ వైస్సార్సీపీ నాయకులు,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పీపీ మధు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో రామనామస్మరణతో గ్రామోత్సవర్యాలీ.

ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు జనవరి 22:
అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రతిపల్లెలో రామనామ స్మరణ చేసుకుంటూ శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిమతో గ్రామోత్సవ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు కుల మత రాజకీయాలకు అతీతంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను టీవీ ద్వారా వీక్షిస్తూ జన్మ ధన్యం చేసుకున్నారు దొర్నిపాడు మండలంలోని ప్రతి గ్రామంలో శ్రీరామ భక్తులతో కలిసి ప్రజలందరూ భజన కీర్తన లు నిర్వహించారు అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో బాల శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామ నడిబొడ్డున సత్ బ్రాహ్మణులచే అయోధ్యలో జరిగే కార్యక్రమాలను అనుకరిస్తూ పూజలు నిర్వహించారు శ్రీరాముని పూజా కార్యక్రమాలలో గ్రామానికి చెందిన నర్రెద్దుల నాగిరెడ్డి ప్రశాంతి దంపతులు అదే విధంగా రామకృష్ణ వాణి దంపతుల చేత పురోహితులు బాలయ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలను చేయించారు. భక్తాదులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు ప్రతి ఇంటిపై శ్రీరామ పథకాలను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో ఏపీ ప్రభుత్వం చర్చలు సఫలం.

-అంగన్వాడీలతో చర్చించిన మంత్రి బొత్స, సజ్జల

- సమ్మె విరమించిన అంగన్వాడీలు - అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది.

- 13 డిమాండ్లలో 10 డిమాండ్లను నెరవేర్చాం : మంత్రి బొత్స సత్యనారాయణ.

-అంగన్వాడీలతో సమ్మె విరమింప చేయడంలో ఏపీ ప్రభుత్వం సక్సెస్

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 22:

– అంగన్వాడీ యూనియన్ నేతలతో జరిగిన చర్చల్లో కీలక అంశాలు

1. అంగన్‌వాడీలు %--% ప్రభుత్వం మధ్య చర్చలు సఫలం. సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించిన అంగన్‌వాడీలు. 42 రోజుల సమ్మెకు తెరదించిన అంగన్‌వాడీలు.

2. ఉభయుల అంగీకారం మేరకు వచ్చే జులైలో జీతాల పెంపుననకు ఒప్పుకోలు.

3. మంత్రి బొత్స, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో జరిగిన చర్చలు సఫలం. చివరి విడతగా నాలుగో దఫా చర్చలు సఫలం.

4. మొత్తం 11 డిమాండ్లలో 10 డిమాండ్లకు ప్రభుత్వం ఆమోదం. ఈ ఏడాది నుంచి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను వర్తింపు చేస్తోంది. ప్రమాద బీమాగా రూ.2 లక్షలు.

అద్దెభవనాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు రూ. 66.54 కోట్ల రూపాయల నిధులను మంజూరు.

– అంగన్వాడి కేంద్రాల్లో పరిశుభ్రతకోసం అవసరమైన చీపురులు, బకెట్లు, మగ్గులు, ఫినాయిల్, సబ్బులు, స్టేషనరీ లాంటి అవసరాలను తీర్చడానికి 55,607 సెంటర్లకి రూ.7.81 కోట్ల రూపాయల నిధులు మంజూరు.

– సొంత భవనాల నిర్వహణ అనగా గోడల పెయింటింగ్ లు, చిన్నపాటి మరమ్మత్తుల క్రింద 21206 అంగన్వాడి సెంటర్స్ కు ఒకొక్క కేంద్రానికి %=ం%.3000/- రూపాయల చొప్పున రూ.6.36 కోట్ల రూపాయల నిధులు విడుదల.

– అంగన్వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమించేందుకు వయోపరిమితిని 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరములకు పెంచుతూ %+.ా.మీా%:44 తేది 20.12.2023 జారీ.

ఆంగన్‌వాడీ వర్కర్లకు నెలకు ఒకసారి, అంగన్‌వాడీ హెల్పర్లకు రెండు నెలలకు ఒకసారి %ూా/ణూా% క్లెయిమ్ చేసుకునేందుకు ప్రభుత్వం మెమో నెంబర్.2303564/2023/%ూ =ా+-×-ూా1,స్%.20.12.2023 ద్వారా ఉత్తర్వులు జారీ. రీ

చేయబడిన తేది నుండి ఇది అమల్లోకి.

అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్‌ల కొనసాగింపుకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయం.

– రాష్ట్రంలో 62 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ వర్కర్లుకు రూ.1 లక్ష మరియు హెల్పర్‌లకు రూ.40000 వేలు సర్వీస్ ముగింపు ప్రయోజనాలను అందించాలని %+.ా.మీా.చీశీ%:47 తేది 20.12.2023 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ. మొదలైన 10 డిమాండ్లకు ఓకే.

ఘనంగా శ్రీరాముడి ఊరేగింపు

రాయికోడ్)

అయోధ్య లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా అంతటా శ్రీరాముడి నామస్మరణనే వినిపించింది,

ముందుగా శ్రీరాముడి, హనుమాన్ మందిరాలలో భక్తులు పూజాకార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ చాలీసా,శ్రీరామ స్తోత్రం పఠించడం జరిగింది,మండలకేంద్రమైన రాయికోడ్ లో ఊరేగింపు సందర్భంగా అర్చకులు సఖరామ్ జోషి, సంజీవ్ జోషి ద్వారా హనుమంతుడికి పూజాకార్యక్రమాలు నిర్వహించి డప్పుచప్పులతో పిల్లలు,పెద్దలు, యువకులు భజన చేస్తూ, నృత్యాలు చేస్తూ పురవీధులగుండా ఊరేగింపు శోభాయాత్ర ను నిర్వహించి రామ మందిర సన్నిధిలో గణపతి పూజ,వరుణ స్థాపన,సీతారాములకు పూజకార్యక్రమం,హారతిని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు,అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు.

హస్నాబాద్ లో హొూప్ న్యూరో ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

రాయికోడ్)

హస్నాబాద్ గ్రామంలో సోమవారం నాడు శ్రీశ్రీ హజరాత్ శంషార్ తబ్రెష్ హుర్స్ జాతర లో హొూప్ న్యూరో అండ్ కార్డియాక్ హాస్పిటల్ వారి డాక్టర్ విట్టల్ మరియు డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పుత్ర హన్మంత్ మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ పాటిల్,మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ ల సహకారం తో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క వైద్య శిభిరం ఏర్పాటుతో జాతర కు వచ్చిన ప్రజలు వినియోగించుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు రజినీకాంత్ వైద్య సిబ్బంది గ్రామస్థులకు తదితరులు పాల్గొన్నారు.

అంతా రామమయం..

త్రేతా యుగంలో 14 యేళ్లు వనవాసం చేసిన రామయ్య.. ఈ కలియుగంలో తను పుట్టిన అయోధ్యలో కొలువు తీరడానికి ఐదు వందల యేళ్లు పోరాటాలు చేస్తే కానీ కొలువు తీరలేదు. మొత్తంగా సుదీర్ఘంగా కొనసాగిన ఈ ప్రస్థానం నేటి ప్రాణ ప్రతిష్ఠతో ముగిసింది. ఒక రకంగా ఈ కలియుగంలో జరిగిన అతిపెద్ద మహా క్రతువుగా అభివర్ణించాలి. నేడు జరిగిన అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు రామజన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్టు ప్రత్యేకంగా ఆహ్వానాలు పలికిన సంగతి తెలిసిందే కదా. రేపటి నుండి (జనవరి 23) నుండి సామాన్య భక్తులకు రామ్ లల్లా దర్శనం ఇవ్వనున్నారు.

ఇక ప్రధాన ఆలయానికి భక్తులు చేరుకోవడానికి 32 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. అయోధ్య ప్రధాన ఆలయాన్ని సంప్రదాయ నాగరశైలిలో నిర్మించారు. 380 అడుగుల పొడువు.. 250 అడుగుల వెడల్పు.. 161 అడుగుల ఎత్తుతో నిర్మించారు.ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తు ఉంది. మొత్తం 392 స్తంభాలు.. 44 గేట్లు ఉన్నాయి. వెయ్యేళ్లకుపైగా చెక్కుచెదరకుండా ఉండేలా, శక్తివంతమైన భూకంపాలను సైతం తట్టుకునేలా అయోధ్య ఆలయాన్ని నిర్మించారు.అడుగుతో ప్రత్యేకత ఉన్న అయోధ్య ఆలయంలో..గర్భగుడిలో ఉన్న శ్రీరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు ప్రసరించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారు.

వైభవంగా ముగిసిన అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ, మందిరంలో కొలువు దీరిన బాల రాముడు

శ్రీరామనవమి రోజు మధ్యాహ్నం 12 గంటలకు మొదలు కానున్న ఈ ప్రక్రియ 6 నిమిషాల పాటు కొనసాగనుంది. ఈ 6 నిమిషాల పాటు గర్భగుడిలోని శ్రీరాముడి విగ్రహ నుదుటిపై సూర్య కిరణాలు ప్రసరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ప్రత్యేక టెక్నాలజీని సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ –సీబీఆర్ఐ రూపొందించింది. దాని కోసం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్–ఐఐఏ సహాయం తీసుకుంది. ఇక దీనికి కావాల్సిన వస్తువులను బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆప్టిక్స్ సంస్థ తయారు చేసి ఇచ్చింది. సూర్యుడి కిరణాలు రాముడి నుదిటిపై ప్రసరించేలా ప్రత్యేకంగా కటకాలు, అద్దాలు, గేర్బాక్సు, గొట్టాలను ఏర్పాటు చేశారు. మూడో అంతస్తు నుంచి సూర్యకిరణాలు గర్భగుడిలోని విగ్రహం వరకు ప్రసరించేలా ఈ పరికరాలను అమర్చారు. ఈ సూర్యతిలకం కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వ్యవస్థలోనూ ఎలాంటి ఉక్కు, ఇనుము, బ్యాటరీలు, విద్యుత్తు వాడలేదని సీబీఆర్ఐ స్పష్టం చేసింది.

ఏటా శ్రీరామనవమికి అన్నారు కదా అని..ఈ శ్రీరామనవమికి శ్రీరాముడి నుదిటిన సూర్యతిలకం చూడొచ్చు అనుకుంటే నిరాశపడాల్సిందే. ఎందుకంటే ప్రస్తుతానికి ఆలయం పూర్తిగా నిర్మాణం జరగలేదు. మొత్తం మూడు అంతస్థులు పూర్తి అయిన తర్వాతే ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. సూర్య కిరణాలు మూడో అంతస్తుపై నుంచి పడాల్సి ఉన్నందున.. ఆలయ నిర్మాణం 3 అంతస్థులు పూర్తైన తర్వాతే దీన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. అయోధ్య రామ మందిరంలో ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ పనులు మాత్రమే పూర్తి కాగా.. 2025 డిసెంబర్ నాటికి మొత్తం 3 అంతస్థులు పూర్తి అవుతాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. అంటే రెండేళ్లతర్వాత మాత్రమే శ్రీరాముడి నుదిటిన సూర్యతిలకం దర్శించుకునే భాగ్యం భక్తులకు కలగనుంది.

500 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఎంతో ఉద్విగ్నంగా నిరీక్షించిన అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా పూర్తైంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ క్రతువు ముగిసింది. సరిగ్గా మధ్యాహ్నం 12:29:08 నుంచి 12:30:32 మధ్య కాలంలో ఈ క్రతువు నిర్వహించారు. వేదమంత్రోఛ్చారణల మధ్య ఈ ఘట్టం పూర్తైంది. ప్రధాని మోదీతో పాటు 14 జంటలు ఈ క్రతువులో పాల్గొన్నాయి. ఈ ముహూర్తాన ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిపోయింది.అయోధ్యలో నాడు ప్రతిజ్ఞ చేసిన వేదిక నుంచే నేడు మోదీ ప్రసంగం..!!

అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ వేళ రామ నామ జపంతో దేశం మొత్తం హోరెత్తింది. ప్రధాని మోదీ అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ఠ క్రతువు లో పాల్గొన్నారు. రాముడి తొలి దర్శనం చేసుకున్నారు. సాష్ఠాంగ నమస్కారం చేసారు. ఉద్వేగానికి లోనైన ప్రధాని తన ప్రసంగంలో రాముడు చూపిన మార్గం గురించి వివరించారు. 32 ఏళ్ల క్రితం రామ జన్మభూమిలో తాను రామాలయం కట్టిన తరువాతనే అయోధ్యకు వస్తానని మోదీ ప్రతిజ్ఞ చేసిన వేదిక నుంచే నేడు రామాలయం ప్రారంభం తరువాత ప్రధాని హోదాలో ప్రసంగించారు.

మోదీ ఉద్వేగభరిత ప్రసంగం అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేళ ప్రధాని మోదీ ప్రసంగం ఉద్వేగభరితంగా సాగింది. ఇకపై మన బాలరాముడు మందిరంలో ఉంటాడని వెల్లడించారు. ఎన్నో త్యాగాలతో మన రాముడు మళ్లీ వచ్చాడని ఉద్ఘాటించారు. త్యాగధనుల ఆత్మలు ఇవాళ శాంతిస్తాయని వ్యాఖ్యానించారు. ఈ క్షణాన రామభక్తులంతా ఆనంద పారవశ్యంలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ శుభ ఘడియల్లో ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఇకపై మన బాలరాముడు టెంట్ లో ఉండాల్సిన అవసరంలేదని అన్నారు. రామ్ లల్లా ఇక నుంచి మందిరంలో ఉంటాడని ప్రధాని వివరించారు. ఈ రాత్రికి ప్రతి ఇంటా దీపాలు వెలగాలని కోరారు. ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించానని చెప్పారు.

మన రాముడొొచ్చాడు న్నో బలిదానాలు, త్యాగాల తర్వాత మన రాముడు వచ్చాడని ప్రధాని వ్యాఖ్యానించారు. మన బాలరాముడు ఇక నుంచి టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదన్నారు. గర్భగుడిలో ఇప్పుడే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. మన రామ్ లల్లా ఇక నుంచి మందిరంలో

ఉంటాడన్నారు. 2024 జనవరి 22.. సాధారణ తేదీ కాదు.. కొత్త కాలచక్రానికి ప్రతీకగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నానన్నారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారని చెప్పారు. న్యాయస్థానాల తీర్పు తర్వాతే మన కల సాకారమైందన్నారు. సాకారమైంది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారిందని వివరించారు. 500 ఏళ్లలో ఆలయ నిర్మాణం ఎందుకు సాధ్యం కాలేదో ప్రజలు ఆలోచించాలని ప్రధాని సూచించారు.

రాజ్యాంగబద్ధంగానే ఈ క్షణం దేశ ప్రజల సహనానికి, పరిపక్వతకు నిదర్శనంగా పేర్కొన్నారు అత్యున్నతమైన ఆదర్శ వ్యక్తికి నేడు ప్రాణప్రతిష్ఠ జరిగిందని చెప్పారు. రాజ్యాంగబద్ధంగానే రామాలయం నిర్మించామని పేర్కొన్నారు. దేశమంతా ఈ రోజు దీపావళి జరుపుకోవాలన్నారు. దేశంలోని ప్రతి ఇంట్లో ఇవాళ రాముడి పేరిట దీపాలు వెలగాలని ఆకాంక్షించారు. భారతదేశ సంస్కృతి, కట్టుబాట్లకు రాముడే మూలమన్నారు. రాముడు అనుసరించిన ఆదర్శం, క్రమశిక్షణ,



విలువలు మనకు పునాదులు, అవే మనకు శిరోధార్యమని ప్రధాని చెప్పుకొచ్చారు. రాముడు 14 ఏళ్లు వనవాసం చేశాడు. కానీ అయోధ్య వాసులు 5 శతాబ్దాలుగా ఈ క్షణం కోసం వేచిచూస్తున్నారని ప్రధాని వ్యాఖ్యానించారు.